# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 19-10-2025 పేజీలు : 9




# కొత్తగా ఉపాధి

- మారనున్న పనుల ప్రాధాన్యత
- జీపీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం
- ఇసుక మేటల తొలగింపు
- ఇందిరమ్మ ఇళ్లు, పొలం పనుల్లో కూలీల సహాయం కోసం ప్రణాళిక

వరంగల్, అక్టోబరు 18: జాతీయ ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పని కల్పించడానికి ఉద్దేశించిన గ్రామసభలు జిల్లాలో ప్రారంభం కానున్నాయి. ఈనెల 2వ తేదీ నుంచే చేపట్టాల్సి ఉన్నప్పటికీ స్థానికసంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి దృష్ట్యా కొత్త పనులను గుర్తించలేదు. ప్రస్తుతం కోడ్ తొలగిపోవడంతో జిల్లాలో ఈనెలలో గ్రామసభల ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులు గుర్తించనున్నారు. మట్టి పనులను తగ్గించి ఆర్థికంగా బలోపేతమయ్యే పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో ప్రధానంగా బిల్డింగులు ఇతర నిర్మాణాలను చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొంది. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్ వాడీ కేంద్రాలకు నూతన భవనాలు, సీసీ రోడ్లు, పాఠశాలల్లో టాయిలెట్లు నిర్మాణాలు, కిచెన్ షెడ్లు, పాఠశాలలకు ప్రహరీ నిర్మాణం పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి అందరి ఆమోదంతో పనులు గుర్తించాలి. జిల్లావ్యాప్తంగా 385 గ్రామ పంచాయతీలుండగా అన్నింటా గ్రామసభలు నిర్వహించడానికి ఇదివరకే ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆమేరకు 58 రకాల పనులు చేపట్టేందుకు అంచనాలు రూపొందిస్తున్నారు. వీలైనంత త్వరగా గ్రామసభలు పూర్తిచేసి మండల పరిషత్‌కు, ఆ తర్వాత జిల్లాకు పంపించి అనుమతులు తీసుకోవాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ యేడాదికి సంబంధించిన పనులు కొనసాగుతాయి. ఆ తర్వాత ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్తగా గుర్తించిన పనులు ప్రారంభిస్తారు.



## అక్కరాజుపల్లి క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదం

### ఏంబిబిస్ డాక్టర్ రవి కిశోర్ మృతి

తరిగొప్పుల అక్టోబర్18ఃమండలంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ రవి కిశోర్ మృతి చెందాడు. మరియపురం అక్కరాజుపల్లి మధ్యలోని మూలమలుపు వద్ద శుక్రవారం సుమారుగా రాత్రి 10 గంటల సమయంలో ఆయన ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.

2లో...

## వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరగాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో వివిధ అంశాలపై సమీక్ష



వరంగల్ సిటీ, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి): నగరంలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ సంబంధిత అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొని సమీక్షించారు.

మిగతా 6లో...

## కప్పాస్ కిసాన్ యాప్‌లో పత్తి అమ్మకాల కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



7లో..

# మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు

**-దుగ్గొండి సీఐ సాయి రమణ**



**నల్లబెల్లి/ అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు సిఐ సాయి రమణ. ఎస్సైవి.గోవర్ధన్ తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 15. తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మెరుగుర్తి రమేష్ తన తల్లి సమ్మక్కతో ఇంటి జాగా పంచివ్వమని ఘర్షణ పడుతుండగా, అక్కడ ఉన్న అతని తమ్ముడు మెరుగుర్తి సురేష్ ఆ విషయంపై ఖండిస్తూ, గతంలో ఇచ్చిన రూ.10,000 బకాయిలను గుర్తుచేశారు. ఈ వివాదం తీవ్రరూపం దాల్చి, సురేష్ కోపావేశంతో తన అన్న రమేష్ పై కత్తితో దాడి చేసి పొట్ట, వీపు భాగాల్లో గాయపరిచాడు.ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో రమేష్ భార్య ఇరుగుర్తి స్వరూప దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, సురేష్ ఆమె చాతి భాగంలో కూడా కత్తితో పొడిచి తీవ్రగాయాలు కలిగించాడు. గాయపడిన రమేష్, స్వరూపలను స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ స్వరూప రాత్రి 10:30 గంటలకు మృతి చెందింది. రమేష్ ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడు మెరుగుర్తి సురేష్‌ను పట్టుకొని శనివారం రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వంపార్లమెంటులో బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి

**రాయపర్తి మండలంలో బీసీ బంద్ ప్రశాంతం**

**పార్లమెంటులో 42 శాతం బీసీ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి**

**రాయపర్తి అక్టోబర్ 18 ప్రజా జ్యోతిః**
కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం తీసుకురావాలని బీసీలకు న్యాయం చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలోశనివారం చేపట్టిన బంద్ విజయవంతము అయింది.బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని బి సి లకు 42% రిజర్వేషన్ రాజ్యాంగ బద్దంగా చట్టసభలలో ప్రకటించాలి అనితెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ కు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకురాయపర్తి మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించి శాంతియుతంగా షాప్ లను, పాఠశాల లు, జూనియర్ కాలేజీ లు బంద్ చేయించి బందును విజయవంతం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు.రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు బందెల బాలరాజు, బండారి శ్రీనివాస్,పూస మధు, అక్బర్, సోమయ్య, ఉబాని సింహాద్రి , గురునాథం, శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల ఉప్పలయ్య, చందూ రాము,బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ అమలుకై నెక్కొండ బంద్ విజయవంతం



**నెక్కొండ: (ప్రజా జ్యోతి) :**
బి.సి. రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. బి.సి. రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నెక్కొండలో రాజకీయ పక్షాలు, కుల సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపునకు మండల ప్రజలు విశేషంగా స్పందించారు. ప్రధాన కూడళ్ల వద్ద వ్యాపార సంస్థలు, దుకాణాలు మూసివేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బి.సి. రిజర్వేషన్ల ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టి.ఆర్.ఎస్., సి.పి.ఐ. పార్టీలతోపాటు ప్రజాసంఘాలు, కుల సంఘాలైన ఎం.ఆర్.పి.ఎస్ (టి.ఎస్), ఎం.ఆర్.పి.ఎస్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం, ముదిరాజ్ సంఘం, రజక సంఘం, యాదవ సంఘం, మేర సంఘం, పద్మశాలి సంఘం, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, టి.ఆర్.ఎస్. మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, సి.పి.ఐ. మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, మేర సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎం.ఆర్.పి.ఎస్. టి.ఎస్. రాష్ట్ర నాయకులు ఈదునూరి యాకయ్య, పద్మశాలి సంఘం నాయకులు కుసుమ చెన్నకేశవులు, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు తోట సాంబయ్య, ఎం.ఆర్.పి.ఎస్. మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, యాదవ సంఘం నాయకులు బొమ్మెర బోయిన రమేష్, దేవన బోయిన వీరభద్రయ్య, మున్నూరు కాపు సంఘం బండి శివ, మాదాసు రవి, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, సారంగపాణి రావుల తిరుపతిరెడ్డి, టి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, గౌడ సంఘం మండల అధ్యక్షులు కక్కర్ల నాగయ్య, పోలిశెట్టి భాను, సింగం ప్రశాంత్, మైనార్టీ సంఘం నాయకులు ఎండి అన్వర్, అఫ్జల్, గిరిజన సమైక్య నాయకులు వాగ్యనాయక్, ఈదునూరి ప్రభాకర్, బోడ అనిల్ తదితరులు పాల్గొన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బీసీ ల తో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



**టేకుమట్ల అక్టోబర్ 18 ప్రజాజ్యోతి న్యూస్ః**
బీసీలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీసీలకు అన్యాయం చేస్తున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లిజిల్లాకార్యదర్శిమారపల్లిమల్లేష్ఆరోపించారు.శనివార ం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలోమాట్లాడుతూ శనివారం జరిగిన సకల జనుల బీసీ బంద్ లో బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పాల్గొనడం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రేక్షక పాత్ర వహించడం సరైనది కాదు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో ఆమోదం తెలిపి రాష్ట్ర గవర్నర్ సంతకం కోసం పంపగా గవర్నర్ సంతకం చేయకుండా అడ్డుకున్నది బిజెపి పార్టీ అని మళ్లీ బీసీ బందులో బిజెపి పాల్గొనడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తే దానికి పార్లమెంట్లో చట్టం చేసి రాష్ట్రపతి గవర్నర్ ఆమోదం తెలపడంలో బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తూ బీసీ బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా అగ్రవర్ణ పార్టీల మోసాలను బీసీ సామాజిక వర్గం ఆలోచించి పోరాటాలు చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

# బీసీ బంద్ విజయవంతం

**- 163 వ జాతీయ రహదారిపై రాస్తారోకో- సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థలు**



**వాజేడు, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాట దక్కాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మండల వ్యాప్తంగా బీసీల ఐక్యత వర్ధిల్లాలని, బీసీల ఐక్యత చాటుకుందాం...హక్కులు సాధించుకుందాం... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి జగన్నాథపురం వై జంక్షన్, పెద్ద గొల్లగూడెంలో 163 వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టి శాంతియుతంగా నిరసన తెలిపి వచ్చి పోయే వాహనాలను నిలిపివేశారు. రాజకీయ పార్టీలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ కి సంపూర్ణ మద్దతు తెలపడంతో బీసీ బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని, బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. బీసి బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వాజేడు ఎస్ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఓడ బలిజ, యాదవ, మున్నూరు కాపు, వివిధ బీసీ సంఘాల నాయకులు, బీసీ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బిసీలకు 42 రిజర్వేషన్ల చట్టంతీసుకురావాలి

## -ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పశపాక కుమార్ మాదిగ

**రాయపర్తి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని పార్లమెంట్లో బీసీలకు 42శాతంరిజర్వేషన్‌బిల్లును ప్రవేశపెట్టిచట్టంతీసుకురావాలని,అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాయపర్తి మండల ఇన్చార్జ్ పసపాక కుమార్ అన్నారు. శనివారంవరంగల్ జిల్లారాయపర్తి మండలంలో తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరియు ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి వషాపక కుమార్ మాదిగ డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం వచ్చేంతవరకు పోరాడతామని అన్నారు. ఎం సి పి ఐ(యు) పార్టీ నుండి గుగులోత్ అరుణ్ నాయక్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్నపాక ఎల్లన్న మాట్లాడుతూ బీసీలకు 40 శాతం కల్పించడంలో మా ప్రభుత్వం ముందుందని అని అన్నారు అలాగే ఇంకా ఈ రిజర్వేషన్ బిల్లు పైన మేమింకా ముందు ముందు పోదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు అయిత యాకయ్య ,అయిత కొమురయ్య, వషపాక రాకేష్, వశపాక జశ్విన్ ,కుక్ర నాను ,మల్యాల సోమయ్య వరుణ్ ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# బిసి ప్రజాసంఘం..ఆధ్వర్యంలో బిసి బంధు విజయవంతం

## -బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్



**సంగెం,అక్టోబర్18(ప్రజాజ్యోతి):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య అన్నారు.శనివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా సంగెం మండల కేంద్రంలో బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు హోటల్లు జూనియర్ కాలేజీలు ప్రయివేట్ విద్యాసంస్థలు స్కూళ్లు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు.బీసీ జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా కూడా కొంత మందిఓర్వలేకపోతున్నట్లుతెలిపారు.కేవలంసర్పంచ్,ఎంపీటీసీ,వార్డు మెంబర్లకు కూడా ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి నోటికాడి ముద్దను లాగివేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి వాసం సురేష్,రాష్ట్రసెక్రటరీవీరేశం,మండలనాయకులుమద్దూరిశ్వర్,రాజు,రమేష్,నిల్,శ్రీకాంత్,మల్లేషం,విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం మండల కేంద్రం లో బంద్ విజయవంతం

## బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య



**తరిగొప్పుల అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:** తరిగొప్పుల మండల ప్రధాన కూడలిలోని వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి.బీసీ సెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్య ఆధ్వర్యంలో బీసీ జేఏసీ పిలుపు మేరకు జరిగిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు.42 శాతం రిజర్వేషన్ల అమలు కోసమే కేంద్రం తలవంచేంతవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్‌కు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.

# బీసీ బందుకు మద్దతుగా నెక్కొండ బీజేపీ



**నెక్కొండ, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని అనూష అశోక్ నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు బంద్‌లో చురుగ్గా పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, చట్టపరమైన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఉదయం నుంచే నాయకులు ముఖ్య కూడళ్ల వద్దకు చేరుకుని మద్దతు కోరగా, వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలన్నీ మూసివేశారు. బస్సులు, ఆటోలు నిలిచిపోవడంతో మండల కేంద్రంలో నిర్మానుష్య వాతావరణం నెలకొంది. బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని అనూష అశోక్ మాట్లాడుతూ... బీసీల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందగా ఉన్నా, రాష్ట్రంలో వారికి న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు మాట్లాడుతూ... బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం జరిగే వరకు తమ ఆందోళన ఆగదని స్పష్టం చేశారు. బంద్‌లో పాల్గొన్నందుకు మండల ప్రజలకు, వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జేఏసీ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఈ బంద్ ముగిసింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్ పాలకుర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,టీపీసీసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారంబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిన్చింది.రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలోపాల్గొనిబీసీల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరుపాటుపడశలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ముఖ్య నాయకుల, రవీందర్ రెడ్డి,మచ్చ నిలయ, మహేందర్ రెడ్డి, మచ్చ రమేష్, కళ్యాణ్ గౌడ్,బీసీ నాయకులు,యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని, విజయవంతం చేసారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం ఎవరు పై పోరాటం

## -చెన్నారావుపేట కేంద్రంలో విచిత్రం పరిస్థితి

## - అన్ని పార్టీలు రోడ్డుపై బైఠాయించారు

## -రాజకీయ పార్టీల ఉనికి కోసమే పోరాట

## - అయోమయంలో ప్రజానీకం


**చెన్నారావుపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లు అమలుకై శనివారం బంధు ప్రకటించిన నేపథ్యంలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్ర విచిత్రమైన పరిస్థితి నెలకొంది అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ సిపిఎం సిపిఐ అన్ని పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించారు.అసలు ధర్నా ఎవరికోసం ఏ పార్టీ వాళ్ళు చేస్తున్నారు అన్ని పార్టీల ఉన్న బీసీల కోసం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ఉనికినీ కాపాడుకోవడానికి ధర్నాలు చేస్తున్నారని స్థానిక ప్రజలు గుసగుస పెట్టుకుంటున్నారు మండల వ్యాప్తంగా బందు ప్రశాంతంగా జరిగింది.

# కొడకండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ నూతన కమిటీ ఎన్నిక

**కొడకండ్ల, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్స్ నూతన కమిటీని శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బొమ్మర గ్రామానికి చెందిన పెంతల బిక్షమమ్మ, ఉపాధ్యక్షులుగా రామవరం గ్రామానికి చెందిన గిరగాని అమరావతి, కార్యదర్శిగా సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మంగ, కోశాధికారిగా నర్సింగాపురంకు చెందిన దండంపల్లి పద్మ, ఉప కోషాధికారి గా దేవరుప్పుల గ్రామానికి చెందిన కారుపోతుల భాగ్యా, సహాయ కార్యదర్శిగా వావిలాల గ్రామానికి చెందిన పేరం ఉమారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిణి వినోధ తెలిపారు.





# ఉద్యోగులు నిర్లక్ష్యం వీడాలి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## రిటైర్డ్ ఏఈ చల్లారఘోత్తం రెడ్డి



**నెక్కొండ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. స్థానిక విద్యుత్ సమస్యలపై రిటైర్డ్ ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) చల్ల. రఘోత్తం రెడ్డి, ప్రస్తుత ఏఈ అధికారిని గట్టిగా నిలదీశారు. గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం, లో-వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ లోపాలపై ఆయన వివరణ కోరారు. ముఖ్యంగా, రైతుల మోటార్లకు, గృహాలకు వస్తున్న విద్యుత్ సమస్యల గురించి ప్రస్తావించారు.మాజీ అధికారి కావడంతో, సాంకేతిక అంశాలను ప్రస్తావిస్తూనే, ఉద్యోగుల నిర్లక్ష్యంపై చల్ల. రఘోత్తం రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన హితవు పలికారు. రఘోత్తం రెడ్డి లేవనెత్తిన అంశాలపై గ్రామస్తులు కూడా గళం విప్పి తమ సమస్యలను ఏఈ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రస్తుత ఏఈ స్పందిస్తూ, త్వరలోనే అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సభకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, గ్రామ అభివృద్ధికి దోహదపడే సూచనలు చేసిన రఘోత్తం రెడ్డికి నెక్కొండ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# అక్కరాజుపల్లి క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదం

## ఏంబిబిస్ డాక్టర్ రవి కిశోర్ మృతి





**తరిగొప్పుల అక్టోబర్18:**మండలంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ రవి కిశోర్ మృతి చెందాడు.మరియపురం అక్కరాజుపల్లి మధ్యలోని మూలమలుపు వద్ద శుక్రవారం సుమారుగా రాత్రి 10 గంటల సమయంలో ఆయన ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ చేరేసరికి రవి కిశోర్ అప్పటికే మృతి చెందాడని అంబులెన్స్‌లో ఉన్న డాక్టర్ తెలిపారు. అనంతరం డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో, సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించారు.మృతుడైన డాక్టర్ రవి కిశోర్ స్వస్థలం పల్నాడు జిల్లా, ఒప్పిచర్ల అని పోలీసులు గుర్తించారు. ఆయన మంచిర్యాల వసుధ హాస్పిటల్‌లో వైద్యుడిగా సేవలు అందిస్తున్నారు.రవి కిశోర్ కి భార్య కుమారుడు రవి కిషోర్ ప్రేమ వివాహం భార్య కూడా ఏంబిబిస్ డాక్టర్ నవీన్ మృతి తో భార్య హిమబిందు కన్నీరుమున్నీరు ఆఇంది మూలమలుపులో ఉన్న చెట్టు ప్రమాదాలకు కారణమవుతోంది, గత సంవత్సర కాలంలో ఎన్నో ప్రమాదాలు జరిగినవి ఎప్పటికైనా సంబదిత అధికారులు స్పందించి చెట్టు ను తొలగించకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతం కావచ్చని హెచ్చరించారు. ఆర్అండ్‌బీ అధికారులు తక్షణం చర్య తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ పర్వతగిరి లో స్వచ్ఛందంగా నిర్వహించారు



**పర్వతగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పిసిసి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సభండ వర్గాలతో కలిసి పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తే కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలపై మొండివైఖరి చూపిస్తున్న అందున ఈరోజు తెలంగాణ బీసీ బంద్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు రామచందర్, బిసి సెల్ అధ్యక్షులు బంధేల వెంకన్న, జనగాం వెంకటేశ్వర్లు, మండ రవి, బుద్ధ కుమారస్వామి, కాంటెం సుధాకర్, అతి కుమారస్వామి,పోకల శంకర్,రావుల రాజు,బిసి నాయకులు తదితరులు పాల్గొనారు.

# కొడకండ్ల మండలంలో బీసీ బంద్ విజయవంతం

**కొడకండ్ల అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలు శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం కొడకండ్ల మండలంలో బంద్ విజయవంతంగా జరిగింది. బందు కు మద్దతుగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బంద్ లో పాల్గొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.



విద్యాసంస్థలను బంద్ నిర్వహించగా, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని ఈ సందర్భంగా పార్టీల నాయకులు , బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మి కంగా సందర్శించిన

## డిఆర్డిఓ, డిఆర్డిఏ రామ్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని మైలారం, తిరుమలాయ పల్లి , జగన్నాథ పల్లి గ్రామలలో శనివారం డిఆర్డిడిఓ, డిఆర్డిడిఏ రామ్ రెడ్డి, ఏ డి ఆర్ డి ఓ రేణుక దేవి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అకస్మిక సందర్శన చేసి పలు సూచనలు సలహాలు అందించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతు రైతులకు వరి కాంటాలు వేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురిచేయద్దు అన్నారు. తేమ శాతం తక్కువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతుల ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమం లో డీపీఎం దాసు , ఏపీఎం రవీందర్ , సీసీ స్వామి, సుధాకర్ ఎం ఎస్ అధ్యక్షులు నీరజ వి వో ఏ నాగమణి ,చందర్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేదాకా పోరాటం కొనసాగిద్దాం

## -నారాయణగిరి యూత్ అధ్యక్షులు దాసరి రాజు కుమార్.



**ధర్మసాగర్, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో బిసి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ లో భాగంగా. నారాయణగిరి లో హై స్కూల్,షాప్స్ తదితర మొదలగు వాటి బంద్ కి బీసీ సంఘాల పిలుపు మేరకు యూత్ అధ్యక్షులు దాసరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.దాసరి రాజ్ కుమార్ మాట్లాడుతూ.రాష్ట్రంలో అధిక జనాభా లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే మేలు జరుగు తుందని ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి బీసీ బిడ్డకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో బీసీ సంఘాల సభ్యులు అప్పని రామ కృష్ణ బండి రాజు,భాషబోయిన. భారత్ ,మస్తాన్ సాయి తేజ సంబరాజు రాంబాబు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పిలుపుమేరకు బంధు సంపూర్ణం



**భీమదేవరపల్లి: అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రజాసంఘాల పిలుపుతో నిర్వహించిన బీసీ బంద్ మండలంలోని ముల్కనూర్ ,కొత్తకొండ తదితర గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చాయి.మండల కేంద్రం సహా పరిసర గ్రామాల్లో వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు , విద్యా సంస్థలు బందుకు సహకరించారు. పోలీసు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు అందేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలో సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ శాంతియుతంగా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ ఐక్య కార్యాచరణ సమితి బంద్‌కు పిలుపునిచ్చింది.కాంగ్రెస్ పార్టీతో పాటు, ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి ,భారతీయ జనతా పార్టీ సహా రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఈ బంద్‌కు మద్దతు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

**-సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శితోట బిక్షపతి**



**హనుమకొండ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** సమాజంలో ఆర్థికంగా, సాంఘికంగా,సామాజికంగా వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో కల్పించాలని బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ లో బాగాంగా శనివారం రోజున హనుమకొండ వెయ్యి స్తంబాల గుడి కాజీపేట రైల్వేస్టేషన్ వరకు బంధు విజయవంతం కోరుతూ వామ పక్ష పార్టీ ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ బందును విజయవంతం చేసిన వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు ప్రజలకు ధన్యవాదములు తెలిపారు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని చెప్పి తీర్మానించి జీవో తీసి బిల్ పాస్ చేసి రాష్ట్ర గవర్నర్కు పంపిస్తే గవర్నర్ బిల్లు పెండింగ్ లో పెట్టడం ఆక్షేపనీయమన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం మెజార్టీ బీసీలకు అన్యాయం అన్నారు. గవర్నరు న్యాయస్థానాలు ఎగువ కులాలకు ఊడిగం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పార్లమెంటులో బీసీ బిల్లు 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ సవరణ చేసి మెజార్టీ సమాజమైన బీసీలు ప్రయోజనం పొందేటట్లు చట్ట సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిల పక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేసినారు. ఈ ర్యాలీలో ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్ సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి హంసారెడ్డి కర్రే రాజిరెడ్డి ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కే శివాజీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యేష బోయిన శ్రీనివాసు మునిగాల బిక్షపతి అశోక స్టాలిన్ జిల్లా సమితి సభ్యులు కొట్టె వెంకటేష్, గుంటి రాజేందర్, రాజు సిపిఎం నాయకులు చొక్కయ దుగ్గెల తిరుపతి వీరన్న వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరగాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో వివిధ అంశాలపై సమీక్ష**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** నగరంలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ సంబంధిత అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భంగా నగర వాసులకు నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్థాయిలో లోపాలను అరికట్టి నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని, అవసరం మేరకు నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల తో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతితో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్ జరగాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు. దీపావళి సందర్భంగా ఉర్సు రంగ లీలా మైదానంలో బల్దియా తరపున విస్తృత ఏర్పాట్లు చేయాలని మైదాన ఆవరణ లో లైటింగ్ తో పాటు భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, ఈఈ లు రవికుమార్, మహేందర్, సంతోష్ బాబు, మాధవి లత, డిఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన జిల్లా ప్రిన్సిపల్ జడ్జి



**హన్మకొండ, అక్టోబర్-18(ప్రజాజ్యోతి):** జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) లో బాలల పరిరక్షణ అధికారిగా సేవందిస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి డాక్టర్ కే పట్టాభి రామారావు అభినందించి సన్మానించారు. శనివారం రోజున హనుమకొండలో మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మనోన్యాయ లీగల్ ఎయిడ్ క్యాంపు ఏర్పాటు చేసిన అనంతరం సిరి స్వచ్ఛంద సంస్థ, అన్నమనేని మేఘాంశ్ ఫౌండేషన్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ సంస్థ ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పాటు,సామాజిక సాహిత్య సాంస్కృతిక రంగాలతో పాటు వృత్తి పరంగా కలుపుకొని ఇరవై ఐదు సంవత్సరాల సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రవీణ్ కుమార్ ను సిల్వర్ జూబ్లీ అవార్డ్, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జడ్జి డాక్టర్ కే పట్టాభి రామారావు మాట్లాడుతూ బాలల రక్షణ పరిరక్షణ కోసం పాటుపడాలని అన్నారు, సామాజిక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల పరంగా మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ పరంగా సేవలు అందించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే, జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితా రెడ్డి, డిఎంఅండ్హెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎఫ్ఎంఎంఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో బంద్ విజయవంతం

**బీసీలను కలవనివ్వని రాజకీయ పార్టీలు**

**బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమార్ స్వామి**



**నల్లబెల్లి /అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ):** తెలంగాణలో స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నచట్టాన్ని [illegible] ఆమోదించకపోవడంపై బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్కు నల్లబెల్ల మండలంలో విశేష స్పందన లభించింది. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఆర్పీఎస్ నేతలు కలిసి బంద్ను విజయవంతం చేశారు. మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థలు అన్నీ మూతపడ్డాయి.బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించేందుకు చేసిన ప్రయత్నంలో సిపీఎం, ఎంసిపీఐ(యు) పార్టీల నుండి అనూహ్యంగా సహకారం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలతో కలిసి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు ఇచ్చారు.తరువాత మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ కుమారస్వామి, బంద్ ఉద్దేశం రాజకీయాలకు అతీతంగా బీసీల ఐక్యత కోసం, కానీ కొన్ని పార్టీలు దాన్ని రాజకీయ వేదికగా మార్చడం విచారకరం అన్నారు. అలాగే బీసీ బిల్లుపై కేంద్రం వెంటనే చర్యకు దిగాలని, తెలంగాణకు చెందిన అన్ని పార్టీల ఎంపీలు, రాజ్యసభ సభ్యులు కలిసి ఒత్తిడి తీసుకురావాలన్నారు. అవసరమైతే తమ పదవులను కూడా త్యజించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇస్తారు శేఖర్, జెట్టి రామ్మూర్తి, మునీందర్, బత్తిని మహేష్, ప్రభాకర్, బత్తిని మల్లయ్య, శివా రెడ్డి, వైనాల అశోక్, చీకటి ప్రకాష్, జక్కుల భగత్, కార్తీక్, దిండు భరత్, గడ్డం రోహిత్, కోల లింగయ్య, భూస కుమారస్వామి, కడియాల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం బీఆర్ఎస్, బీజేపీ నేతలు విడివిడిగా రోడ్డు మీద బైఠాయించారు. పోలీస్ ఎస్సై వడిచెర్ల గోవర్ధన్ వారితో చర్చించి రోడ్డును క్లియర్ చేశారు. కుమారస్వామి ఏ పార్టీ జెండా ఎగరేయకుండా కేవలం బీసీ హక్కుల కండువాతో మాత్రమే ర్యాలీలో పాల్గొనడం పట్ల పలువురు నేతలు ఆయనను అభినందించారు.

## బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల అమలు చేయాలి

**పాలకుర్తి అక్టోబర్ 18/ ప్రజా జ్యోతి /** బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల బంధు లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బి సి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్, దుంపల సంపత్, సిపిఎం మండల కార్యదర్శి సారయ్య, సిపిఐ ఎంఎల్ ( లిబరేషన్) సాంబయ్యాలు మాట్లాడుతూ 56% శాతం ఉన్న బీసీలు తక్కువ శాతం ఉన్న అగ్రకులాలు అధికారం చేపట్టి బీసీ వర్గాలకు అన్యాయం చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలలో బీసీలకు 42% శాతం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, కొందరు అగ్రవర్గాల నాయకులు బీసీలకు 42% శాతం ఇవ్వకూడదని హైకోర్టులో స్టే తీసుకొచ్చి జీవో నిలిపివేసి నిరాశ కల్పించారని స్థానిక ఎన్నికలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సుప్రీం కోర్టు ద్వారా బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు అన్ని రాజకీయ పార్టీ బీసీ నాయకులు ఐక్యతతో పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# నేడే నరకాసుర వధ

- ఉర్సు గుట్ట కుడా మైదానంలో ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- 58 అడుగుల ఎత్తయిన విగ్రహం
- శక్తివంతమైన బాణాసంచాతో నరకాసుర దహనం
- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు గుట్ట వద్ద గల కుడా మైదానంలో నరకాసుర వధ ఉత్సవానికి కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణలోనే అత్యంత వైభవోపేతంగా 58అడుగుల ఎత్తయిన విగ్రహంతో ఇక్కడ నరకాసుర వధ ఉత్సవం నిర్వహిస్తు టారు. కనులు మిరుమెట్లు కొలిపే విద్యుత్ కాంతుల నడుమ శక్తివంతమైన బాణాసంచాతో ఆకాశంలో నక్షత్రాల వలె మెరిసే తారాజువ్వలతో ఆహుతులను ఆకట్టుకునే విధంగా నరకాసురవ ఉత్సవం నిర్వహిస్తుంటారు.



కార్యక్రమానికి మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పోలీస్ ఇతర శాఖల సహకారంతో కమిటీ సభ్యులు దాతలు సహాయ సహకారాలతో ఉత్సవం జరుగుతుంది. సుమారు 20నుంచి 30వేల మంది నరకాసుర వధను వీక్షించడానికి హాజరవుతారు. గతంలో జరిగిన యదార్ధ సంఘటనలను నేటి తరానికి తెలియజేసే ఉద్దేశంతో నరకాసుర వధ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా నరకాసుర సంహారం జరిగిన తర్వాతనే దీపావళి పండుగ జరుపుకొనుట ఆనవాయితీగా వస్తున్నది. అదే అదేవిధంగా నరకాసుర వధ వీక్షించిన తర్వాతనే దీపావళి నోములు వ్రతాలు నిర్వహించుకుంటే శుభాలు కలుగుతాయని వేద బ్రాహ్మణులు తెలిపారు. **అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలి:** ఎంతో వ్యయ ప్రయాసలు కోర్చి పురాణ ఇతిహాసాలలో జరిగిన సంఘటనలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి మరియు ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఉత్సవం ప్రారంభం కానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కావున నగర ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మరుపల్ల రవి కోరారు.

## మల్లూర్ లో బిసి జేఏసీ బంద్ సక్సెస్

**మల్లూర్, ప్రజాజ్యోతి అక్టోబర్ 18 :** బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మండలంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పక్కాగ అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ



పార్టీలతో పాటు బీసీ సంఘాలు, బంద్ లో పాల్గొన్నారు. ఈ బంధు కు ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. దీంతో మండలంలోని విద్యాసంస్థలు, సెలవులు ప్రకటించాయి. మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ జంక్షన్, కొయ్యూరు ప్రదాన రహదారి పై బిసి జేఏసీ నాయకులు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపడంతో ఇరువైపులా మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వ్యాపార, వాణిజ్య సముదాయలు సైతం బంద్ కు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచాయి. అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో శాంతియుత వాతావరణంలో ఈ బంధు విజయవంతమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ రాజకీయ డ్రామా

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది- తమిళనాడులో జయలలిత 58 శాతం అమలు చేయలేదా
- బీజేపీ పార్టీతోనే బీసీలకు న్యాయం- శాంతియుతంగా బంద్ చేపట్టిన బిజెపి శ్రేణులు
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ది రాజకీయ ప్రేమ మాత్రమేనని, అమలులో ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ స్పష్టం చేశారు. శనివారం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు వరంగల్ నగరంలో శాంతియుతంగా బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది అంటూ ప్రశ్నించారు. బీసీ పై రేవంత్ రెడ్డి సర్కారుది కపట ప్రేమ అని విమర్శించారు. నాడు జయలలిత తమిళనాడు లో 9వ షెడ్యూల్ ప్రకారం 58 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయలేదా అంటూ గంట నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే ప్రభుత్వం అసలు కుట్ర బయట పడిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ది పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు బీసీల పక్షాన మేము పోరాడుతామని రవికుమార్



హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని బంద్ కు అన్ని సహకరించిన అన్ని వ్యాపార, వాణిజ్య, విద్య రంగానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 21 న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

-యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

-కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఎస్ఐ 2 రాజన్ కుమార్

**మల్హర్, ప్రజాజ్యోతి అక్టోబర్ 18 :** ఈ నెల 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో భూపాలపల్లి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లు తెలిపారు. మండలంలోని యువత, ప్రజలు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం అనేది అన్ని దానాల్లోకెల్లా మహాదానమని పేర్కొన్నారు. ఆపద సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో ఎందరికో రక్తం అవసరముటుందని, అలాంటి వారికి రక్తం దానం చేయడం వారి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని అన్నారు.

# కప్పాస్ కిసాన్ యాప్‌లో పత్తి అమ్మకాల కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** పత్తి అమ్మకాలు కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా తప్పనిసరి – రైతులు తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రైతులు తమ పత్తి (కప్పాస్) అమ్మకాలను "కప్పాస్ కిసాన్ యాప్" ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకుని స్లాట్ బుకింగ్ చేయాలని సూచించారు. ఈ యాప్ ద్వారా పత్తి మార్కెట్ విక్రయాల్లో పారదర్శకతను పెంపొందించడం, రైతులకు సరైన ధర అందించడం, మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు విక్రయించే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం: రైతులు తమ ఆధార్ నంబర్, పంట వివరాలు, మరియు క్రాప్ బుకింగ్ వివరాలతో "కప్పాస్ కిసాన్" యాప్‌లో లాగిన్ కావాలి. యాప్‌లోని "స్లాట్ బుకింగ్" ఆప్షన్‌ను ఎంచుకొని, పత్తి అమ్మకానికి కావలసిన తేదీ, కొనుగోలు కేంద్రం / గిన్నింగ్ మిల్, బేల్స్ సంఖ్య, మరియు అంచనా బరువు వివరాలు నమోదు చేయాలి. వివరాలు సరిగ్గా నమోదు చేసిన తర్వాత, రైతు మొబైల్‌కి స్లాట్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ (బుకింగ్ ఐడి) వస్తుంది. స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ లేకుండా మార్కెట్‌లో అమ్మకం చేయడం సాధ్యం కాదు. రైతులు ముందుగా తమ మొబైల్ నంబర్ సరిగా ఉందో లేదో తనిఖీ చేయాలని, తప్పు మొబైల్ నంబర్ ఉన్న రైతులు, సంబంధిత వ్యవసాయ



విస్తరణాధికారి (ఏఈఓ) ద్వారా ఫోన్ నంబర్ సవరణ (కరెక్షన్) చేయించుకోవాలన్నారు. ఫోన్ నంబర్ సరిగా లేకపోతే స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ రాదని, దాంతో పత్తి అమ్మకానికి అనుమతి ఉండదన్నారు. కౌలు రైతుల కోసం ప్రత్యేక సూచన: కౌలు రైతులు తప్పనిసరిగా తమ వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి "కప్పాస్ కిసాన్" లో నమోదు చేసుకోవాలన్నారు రిజిస్ట్రేషన్ సమయంలో అద్దె భూమి వివరాలు, పంట వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయని కౌలు రైతులు ప్రభుత్వ గుర్తింపు మార్కెట్ కేంద్రాల్లో అమ్మకానికి అనుమతి పొందరన్నారు.రైతులకు కలిగే ప్రయోజనాలు: యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయడం వల్ల మార్కెట్‌లో పారదర్శకత ఉంటుందన్నారు. రైతులు తమకు అనుకూలమైన తేదీ, కేంద్రం ఎంచుకోవచ్చన్నారు. ఎం ఎస్ పి ధరలు ప్రభుత్వం స్లాట్ బుకింగ్ ఆధారంగా అమలు చేస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ రికార్డులు భవిష్యత్ పథకాలు, బీమా ప్రయోజనాలకు ఉపయోగపడతాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీలు, ఏఈఓ లు, గ్రామస్థాయిలో రైతులకు యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మెరుగైన న్యాయ సేవలు అందించాలి




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :**
కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డిలి సూచించారు. జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్ లో 10 ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనంలో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో అవకాశం

**స్పెషల్ ఆఫీసర్ సునీత.**



**నల్లబెల్లి/అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని. శనివారం స్పెషల్ ఆఫీసర్ సునీత తెలిపారు ఆమె మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్%-%19 రెజ్లింగ్ పోటీలు హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో శుక్రవారం జరిగాయి.ఈ పోటీల్లో కేజీబీవీ నుంచి ఎనిమిది మంది విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చూపారు. వారిలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు అజ్మీర మానస - పెంట అర్చన అద్భుత ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. వీరు ఈ నెల 21 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఎస్ఓ సునీత, పి ఈ టి, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో కృషి చేస్తే మంచి భవిష్యత్తు సాధ్యం అవుతుందని విద్యార్థినులకు సూచించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని ప్రోత్సహించారు.

# మృతురాలి కుటుంబన్ని పరామర్శించిన

**బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 18:** గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామంలోని పల్లెబోయిన కొమురమ్మ మృతి చెందగా శనివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీ ఊర నవీన్ రావు మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించారు మృతిరాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**
జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వో లతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, మరియు ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి-శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే (నాన్ కమ్యూనికబుల్ డయాసిస్ సర్వే) నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాల ని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపినారు ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాల ని కోరారు. దీని కనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకోవాలని కోరారు. అసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది తప్పని సరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు.ఆన్లైన్‌చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. టీబి భారత్ ముక్తి మూర్చ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్యునైజేషన్ 100% ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధి గ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని సూచించారు. జిల్లాలో నమోదైన కుష్టి వ్యాధి కేసులకు తగిన చికిత్సలు అందించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల దగ్గరి ఇంటి వారిని స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు చేసి వ్యాధులు విస్తరించకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించేముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను తప్పక పాటిస్తామని సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక వర్గానికి అవకాశాలు కల్పించిది బిజెపి ప్రభుత్వం

**కోరుకొప్పుల నాగేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు**

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ అక్టోబర్ 18:**
రాష్ట్ర వ్యాప్తంగాసంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ కి బిజెపి పార్టీ పూర్తి సంఘీభావం తెలిపింది .అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు నుండి బూత్ అధ్యక్షుల వరకు వారి వారి ప్రాంతాలలో బిజెపి నాయకులు బంద్ లో పాల్గొన్నారు.కానీ జఫర్ గడ్ మండలం లో కమ్యూనిస్ట్ పార్టీ లు సమస్యను తప్పుదోవ పట్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం దిష్ట బొమ్మ దహనం చేయడం వారి విజ్ఞతకి వదిలేస్తున్న కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ కాల్చిన స్థలం లోనే కమ్యూనిస్ట్ పార్టీల దిష్టి బొమ్మను కాల్చడం అక్కడే మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.కమ్యూనిస్ట్ పార్టీలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి మోడీ సర్కారం లో రాష్ట్రపతి గారు గిరిజన మహిళా ఉపరాష్ట్ర పతి %ప్రధాన మంత్రివర్యులు %కేంద్ర మంత్రివర్గం లో 27% %బీజ% లు ఉన్నారు .తెలంగాణాలో బిజెపి అధికారం లోకి వస్తే %బీజ% నీ ముఖ్యమంత్రిని చేస్తాం అని చెప్పిన పార్టీ బిజెపి అనే విషయం వారు తెలుసుకోలేక పోవడం అజ్ఞానమే ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు ఎదులాపురం మదన్ మోహన్ జిల్లా నాయకులు గద్దం రాజు గౌడ్ గోదారి సాయిరాం మండల ఉపాధ్యక్షులు సింగారపు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి గొలుసుల లింగ యాదవ్ మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరాగోని యాదగిరి గౌడ్ బూత్ అధ్యక్షులు దుద్దుల చంద్రమౌళి గౌడ్ చవనబోయిన శ్రీనివాస్ తాటికాయల హరికృష్ణ సింగారపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గణపురం పట్టాభి రామాలయనికి నగదు ఆలయ అభివృద్ధికి

**సిఐ రాజగోపాల్ గౌడ్ పర్వతగిరి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్18:**
గణపురం మండల కేంద్రంలోని పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా గణపురం గ్రామస్తులు బూర రజిత రాజగోపాల్ గౌడ్ సిఐ పర్వతగిరి దంపతులు 10116 రూ



ఆలయ కమిటీకి నగదుగా ఇవ్వడం జరిగింది సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరిమీద ప్రేమతో ప్రతిష్టాపన కార్యక్రమంలో నా వంతుగా సహాయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

